నమస్తే తెలంగాణ
జోగులాంబ గద్వాల వనపర్తి
5 | మహబూబ్‌నగర్, శుక్రవారం 30 మే 2025 | JOGULAMBA GADWAL WANAPARTHY

దేవరకద్ర మండలం గోపన్‌పల్లి శివారులో నాగలితో పొలం దున్నుతున్న రైతులు

కోటి ఆశలతో..

- ముందస్తు వర్షాలతో చిగురిస్తున్న ఆశలు
- సంతోషంతో పంటల సాగు మొదలెట్టిన అన్నదాతలు

నైరుతి రుతుపవనాలు పది రోజుల ముందే ఉమ్మడి పాలమూరు జిల్లాను పలుకరించాయి. చాలాకాలం తర్వాత మే నెలలోనే రావడం శుభ పరిణామంగా రైతులు భావిస్తున్నారు. సీజన్ ప్రారంభం కాకముందే వరుణుడు కరు ణిం చ డంతో ఆశలు చిగురిం చాయి. ఈ వానకాలం వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండా లని కోటి ఆశలతో అన్న దాతలు పంటల సాగు మొదలు పెట్టారు. పలు చోట్ల కర్షకులు పొలం బా ట పట్టారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా రైతు భరోసా ఇవ్వక పోటంతో పెట్టు బడులు తడిసి మోపడవడం ఖాయమని పలు వురు రైతులు ఆందో ళన చెందుతున్నారు. ఓ వైపు రుతుపవనా లు వచ్చాయన్న సంతోషం ఉన్నా.. మరోవైపు భూమి పుత్రులను భయం వెంటా డుతున్నది. గ తేడాది వేసిన పంటను అనుకున్న స్థాయిలో ప్ర భుత్వం కొనుగోలు చేయ క పోవడం.. మద్దతు ధర ఆశించిన స్థాయిలో రాకపోవడం.. ఇప్పటికీ కొందరి రైతుల ధాన్యం ఇంకా కొనుగోలు కేంద్రాల్లోనే ఉండడం.. వర్షా లకు తడుచి మొలకెత్తుతుండడంతో పరిస్థితి అగ మ్య గోచరంగా తయా రైంది. ఈ తరుణంలో దేవు డిపై భారం వేసిన అన్నదాత లు పంటల సాగుకు సమా యత్తమవుతున్నారు.

- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, మహబూబ్‌నగర్

జెన్‌కో ఉద్యోగుల నిరసన

ఈగలపెంట టీజీ జెన్‌కో సర్కిల్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న విద్యుత్ ఉద్యోగులు

- శ్రీశైలం జలవిద్యుత్ కేంద్రం సర్కిల్ ఆఫీస్ ఎదుట జేఏసీ నేతల నినాదాలు
- విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించొద్దని డిమాండ్

దోమలపెంట, మే 29 : శ్రీశైలం విద్యుత్ కేంద్రంలోని ఉద్యో గులు నిరసన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని విద్యుత్ సంస్థలను ప్రైవే టీకరించాలన్న నిర్ణయాన్ని వ్యతిరేకించారు. తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు నిర సన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఈగలపెంట శ్రీశైలం ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రం వద్ద ఉన్న సర్కిల్ కా ర్యాలయంలో నిర్వహిం చిన సమా వేశంలో రాష్ట్ర పవర్ ఎంప్లా యీస్ జేఏసీ కో– చైర్మన్ చరణ్ మాట్లా డారు. విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరిస్తే ఆ యా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యో గులకు ఉద్య గ భద్రత ఉండదని ఆవేదన చెందారు. అలాగే పేదలకు ఇస్తున్న విద్యుత్ క్రాస్ సబ్సిడీలు ఎత్తేసే అవకాశం ఉన్నదని ఆరో పిం చారు. ప్రైవేటీకర ణను వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యో గులందరూ ఐక్యంగా ఉద్య మం చేయాలని ఆయన పిలు పునిచ్చారు. పవర్ ఎంప్లాయీస్ జేఏసీ నాయకులు రామ్మోహన్, 327 యూనియన్ అశోక్, 11 04 యూనియన్ వంశీ, సునీల్, ఇంజినీర్లు సందీప్‌రెడ్డి, శివదీప్, నరేశ్, నాను, ఊస్సేనప్ప, వెంకట్‌రెడ్డి, విజయ, చంద్రిక, ప్రభా వతి, ఉమాశెట్టి, ప్రగతి, తిరుపతమ్మ, రాధిక పాల్గొన్నారు.

రైస్‌మిల్లులపై విజిలెన్స్ అధికారుల దాడులు?

గద్వాల అర్బన్, మే 29 : జోగుళాంబ గద్వాల జిల్లాలో సీఎంఆర్ వడ్లు అడించే రైస్ మిల్లులపై విజిలెన్స్ అధికారులు రెండు రోజులుగా రహ స్యంగా తనిఖీలు చేపట్టినట్లు తెలిసింది. ఈ సీజన్‌లో వడ్ల కొను గోలు ఇంకా కొన సాగుతున్నది. అయితే దీన్ని అదునుగా చేసుకున్న కొంత మంది రైస్ మిల్లర్లు రహస్యంగా కర్ణాటక,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ధాన్యం తక్కువ ధరకు తెచ్చుకుంటున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. స్టాక్ పాయింట్‌తో పాటు అన్ని వ్యవహారాల గురించి విజి లెన్స్ అధికారులు రైస్ మిల్లర్ల నుంచి లోతుగా ఆరా తీసి నట్లు తెలిసింది. అయితే విజిలెన్స్ అధికారులు మిల్లులపై తని ఖీకు వచ్చే విషయాన్ని పౌరసర ఫరాల శాఖలో విధులు నిర్వహించే ఓ కీలక అధికారి లీక్ చేస్తున్నట్లు పుకార్లు విని పిస్తున్నాయి. ఈ విషయమై అదనపు కలెక్టర్ లక్ష్మీనారా యణను వివరణ కోరగా, విజిలెన్స్ తని ఖీలు ఏవీ చేప ట్టలేదని సమా ధాన మిచ్చారు.

వడ్ల కొను 'గోల్‌మాల్'

గట్టు, మే 29 : మండలంలో వడ్ల కొను 'గోల్‌మాల్' జరి గుతు న్నట్లు గురువారం పెద్దఎత్తున ప్రచారం జరి గింది. 200కుపైగా బస్తా లతో కర్ణాటక తుంగభద్ర నుంచి వచ్చిన వడ్ల లారీ నేరుగా మండలంలోని ఓ కొను గోలు కేంద్రానికి వచ్చిందని సమా చారం. వ్యవయాసా ధికారులు వడ్లు ఇక్కడివేనని ధృవీకరిం చారని తెలిసింది. ఈ క్రమంలో వడ్లకు పీఏసీసీఎస్ అధికా రులు ట్రాక్‌షీట్‌ను సిద్ధం చేసి జిల్లా కేంద్రం గద్వాలోని ఓ ప్రముఖ రైస్‌మిల్లుకు పంపాలని నిర్ణయించారు. కాగా ఈ గూడుపుఠాణి బయటకు పొక్కి జిల్లా ఉన్నతా ధికా రులకు సమా చారం వెళ్లడంతో వారు విచారణకు ఆదే శిం చారు. కోఆప రేటివ్ అసిస్టెంట్ సబ్ రిజిస్ట్రార్, వడ్ల కొను గోలు జిల్లా మానిటరింగ్ అధికారి మహేశ్ గురువారం విచారణ చేపట్టారు. అయితే విచారణలో ఏం తేలిం ద నేది తెలియాల్సి ఉన్నది.

పాలమూరు యూనివర్సిటీ ప్రధాన ముఖద్వారం

- కళాశాలల్లో రెండో విడుత రిజిస్ట్రేషన్లు షురూ..
- జూన్ 8వ తేదీ వరకు అడ్మిషన్లకు అవకాశం
- పీయూ పరిధిలో 69 కళాశాలల్లో 30,820 సీట్లు

నేటి నుంచి దోస్త్

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, మే 29 : పాల మూరు విశ్వవిద్యాలయం పరి ధిలోని డిగ్రీ కళా శా లల్లో ప్రవేశాలకు 'దోస్త్' (డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్– తెలంగాణ) మొదటి విడుత సీట్ల కేటా యింపు గు రువారం పూర్త య్యింది. తొలి విడుతలో మొత్తం 3,358 మందికి మాత్రమే సీట్లు కేటా యిం చాలు. ఉమ్మడి పాలమూరు జిల్లావ్యాప్తంగా దోస్త్ ఆన్‌లై న్ ప్రక్రియలో 69 కళా శాలల్లో మొత్తం 30,820 సీట్లు అందుబా టులో ఉన్నాయి. సంప్ర దాయ డిగ్రీ కోర్సుల్లో మొదటి విడుతలో నాలుగో వంతు సీట్లు కూడా భర్తీ కాలేదు. మొత్తం 30 వేలకు పైగా సీట్లు ఉండగా.. కేవలం 3 వేల మంది మాత్రమే విద్యార్థులే పొందారు. 25 శాతం డిగ్రీ కళా శాలల్లో చేరేం దుకు ఒక్క విద్యార్థి ముందుకు రాలేదు. మొదటి విడుతలో సీటు పొందిన అభ్యర్థులు దోస్త్ వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేసు కోవా లని పీయూ అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ చంద్ర కిరణ్ తెలిపారు. సెల్ఫ్ రిపోర్టింగ్ చేసు కొని సీటు రిజర్వ్ చేసుకున్న తర్వాత అవ సరమైతే రెం డో విడుతలో మరింత మెరు గైన సీటు కోసం ప్ర యత్నిం చుచ్చని, జూన్ 6వ తేదీలోపు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయక పోతే.. సీటు కోల్పోతారని స్పష్టం చేశారు. మొదటి ఫేజ్‌లో కళా శాలల్లో సీటు పొందిన విద్యార్థులు వెంటనే సంబం ధిత కళా శా లలను సంప్రదిం చాలని కోరారు.

నేటి నుంచి రెండో విడుత

పీయూ పరి ధిలోని కళా శాలల్లో డిగ్రీ చదవ డా నికి 2025–26 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) ప్రక్రియ కొన సాగుతున్నది. ఇంటర్‌లో ఉత్తీర్ణులై డిగ్రీ చదవాలనుకునే వారి కోసం ఈ నెల 30 నుంచి రెండో విడుత ప్రారంభం కానున్నది. ఈనెల 30 నుంచి జూన్ 8వ తేదీ వరకు రూ.200 నిర్ధేశిత రుసుము చెల్లించి దర ఖాస్తు చేసుకు నే దుకు అవకాశం కల్పిం చారు. రిజిస్ట్రే ష న్‌కు సంబం ధిత విద్యార్హత ధ్రువపత్రాలతో పాటు ప్రధానంగా విద్యార్థుల మొబైల్ నెంబర్‌కు ఆధార్ అను సుధానం చేసి ఉం డాలి. రిజిస్ట్రేషన్ చేసు కున్న అనంతరం విద్యార్థుల మొ బైల్ నెంబర్లకు వచ్చిన ఓటీపీ ద్వారా రిజిస్ట్రే ష న్ ప్రక్రియ పూ ర్తవుతుంది. జూ న్ 13న సీట్ల కేటా యింపు ఉండనుండ గా.. జూన్ 18న రిపోర్టిం గ్‌కు తుది గడువుగా అధికారులు పేర్కొన్నారు.

- డాక్టర్ చంద్రకిరణ్, అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్, పీయూ

ఆర్డీఎస్ ఆనకట్టపై పారుతున్న వరద

మొదలైన వరద

- టీబీ డ్యాంకు 12,700 క్యూసెక్కులు, ఆర్డీఎస్‌కు 9,310 క్యూసెక్కులు రాక

అయిజ, మే 29 : నైరుతి రుతుపవనాల ప్రభావంతో కర్ణాటకలోని ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కృష్ణా, తుంగభద్ర నదులకు వరద మొదలైంది. గురువారం టీబీ డ్యాంకు ఇన్‌ఫ్లో 12,700 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 188 క్యూసెక్కులుగా నమోదైంది. డ్యాం గరిష్ఠ నీటిమట్టం 1633 అడుగులకుగానూ.. ప్రస్తుతం 1591.50 అడుగులకు చేరగా.. పూర్తిస్థాయి సామర్థ్యం 100.855 టీఎంసీలు ఉండగా.. ప్రస్తుతం 12.333 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. అలాగే ఆర్డీఎస్ ఆనకట్టకు వరద పోటెత్తుతోంది. ఇన్‌ఫ్లో 9,310 క్యూసెక్కులు, అవుట్‌ఫ్లో 9,310 క్యూసెక్కులుగా నమోదైంది. ఈ నీరంతా దిగువన ఉన్న సుంకేసుల బారాజ్‌కు చేరుతున్నట్లు ఆర్డీఎస్ కర్ణాటక డీఈ శాంతరాజు తెలిపారు. ప్రస్తుతం ఆనకట్టలో 9 అడుగుల నీటిమట్టం ఉన్నట్లు పేర్కొన్నారు.

- జూరాల ప్రాజెక్టుకు జలకళ
- 82 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- 12 గేట్ల ద్వారా నీటి విడుదల
- టీబీ డ్యాం, ఆర్డీఎస్‌కూ వరద
- సుంకేసుల జలాశయం ఒక గేటుతో దిగువకు నీళ్లు
- శ్రీశైలానికి లక్ష క్యూసెక్కులు
- తీర ప్రాంతాల వాసులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన
- రెండు నదుల్లో చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరిక

జూరాల డ్యాం నుంచి విడుదలవుతున్న నీళ్లు

తరలివచ్చిన కృష్ణమ్మ

మహబూబ్‌నగర్, మే 29 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): కృష్ణానదికి వరద పోటెత్తింది. జూరాల ప్రా జెక్టు నిండిపోవడంతో గురువారం సాయంత్రం 12 గేట్లు ఎత్తి 82,000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడు దల చేశారు. ఎగువ నుంచి అర్ధరాత్రి వరకు లక్ష క్యూసెక్కులు దాటుతుందని, మరిన్ని గేట్లు ఎత్తివేసే అవ కాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మరోవైపు తుంగభద్రా నదికి కూడా వరద పోటెత్తడంతో సుమారు 15వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. సుంకే సుల డ్యాం నిండిపోవడంతో మధ్యాహ్నం 3గేట్లు, సాయంత్రానికి ఒక గేటు ఎత్తారు. ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాలో రుతుపవనాల ప్రభావంతో నాలుగు రోజుల నుంచి అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తున్నాయి. నారాయణపేట, గద్వాల జిల్లా లలో రెండు జీవనదులు పొంగిపొర్లు తుండ డంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతున్నది. వానకాలం ప్రారంభం కాకముందే ప్రధాన నదులకు వరద పోటెత్తడం ఇదే తొలిసారి. ఇటు కృష్ణ, అటు తుంగభద్ర నదుల నుంచి సుమారు లక్ష క్యూసెక్కుల నీటిని శ్రీశైలానికి వదులు తు న్నారు. శుక్రవారం నాటికి మరింత పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది.

జూరాలను తాకిన నీలవేణి

నారాయణపేట జిల్లా తంగిడి వద్ద కృష్ణానది తెలం గాణలోకి ప్రవేశిస్తుంది. ఇటీవల కర్ణాటక, తెలంగాణ సరిహద్దులోని పరివాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు నమోదవుతున్నాయి. దీంతో నాలుగు రోజుల నుంచి కృష్ణానదికి స్వల్పంగా నీరు వచ్చి చేరుతున్నది. వరద క్రమేపీ పెరుగుతుండడంతో జూరాల ప్రాజెక్టు గంటల్లోనే నిండిపోయింది. దీంతో నీటిపారుదల శాఖ అధికారులు సాయంత్రం 12గేట్లు ఎత్తి 82,000 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. మరోవైపు రేపటి వరకు లక్ష క్యూసెక్కుల వరద వచ్చే అవకాశం ఉందని, మరిన్ని గేట్లు ఎత్తివేస్తామన్నారు.

తుంగభద్రకు పోటెత్తిన వరద..

కృష్ణమ్మకు భారీ వరద వస్తున్న నేపథ్యంలో అటు తుంగభద్రా నదికి కూడా వరద పోటెత్తితోంది. వారం రోజుల నుంచి ఎగువ కర్ణాటకలో భారీ వర్షాలు కురు స్తున్న నేపథ్యంలో ఆర్డీఎస్ వద్ద 15,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. దీంతో సుంకేసుల వద్ద మూడు గేట్లు ఎత్తివేశారు. సాయంత్రానికి వరద తగ్గుముఖం పట్ట డంతో ఒక గేటు ఎత్తి దిగువకు నీరు విడు దల చేస్తున్నారు. ప్రస్తుతం తుం గభద్ర కు ఇన్‌ఫ్లో 6000 క్యూసెక్కులు గా నమోదైంది. కాగా మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలోని రెండు నదులకు వరద వచ్చే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.

శ్రీశైలానికి లక్ష క్యూసెక్కులు..

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కృష్ణ తుంగభద్ర నదులు పోటెత్తుతుండడంతో శ్రీశైలానికి లక్ష క్యూసె క్కులను వదులుతున్నారు. కృష్ణ నుంచి 82,000, తుంగభద్ర నుంచి 15000 పైచిలుకు క్యూసెక్కుల వరద నీరు చేరుతూ ఉండడంతో శ్రీశైలం వైపు పరుగులు తీస్తోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కూ డా భారీ వర్షాలు నమోదవు తున్నాయి.

పరీవాహకం అలర్ట్

నారాయణపేట, జో గుళాంబ గద్వాల, నాగర్‌కర్నూల్ జి ల్లాలో కృష్ణా నది పరివాహక ప్రాం తాల ప్రజలు అ ప్రమత్తంగా ఉం డాలని అధికారులు సూచిస్తున్నారు. భారీ వర్షాల నేప థ్యంలో కృష్ణా నదికి వరద పెద్ద ఎత్తున తరలి వస్తుంది. శుక్రవారానికి మరింత పెరిగే అవకాశం ఉండడంతో నదీ పరివాహక ప్రాంతంలోని గ్రామాల ప్రజలతోపాటు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరికలు జారీ చేశారు. జూరాల ప్రాజెక్టు కూడా అంత కంతకూ వరద పెరుగుతుండడంతో బ్యాక్ వాటర్‌లో దిగవద్దని సూ చిస్తున్నారు. వరద వస్తున్న నేపథ్యంలో కృష్ణ మండ లంలో రెవెన్యూ యంత్రాంగం నదీ పరీవాహక ప్రాంతా లను పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఎండా కాలం చివర్లో వర్షాకాలం ప్రారం భం కాకముందే రెండు నదులు ఉప్పొంగడంతో రైతుల్లో హర్షం వ్యక్తం అవుతు న్నది.

నారాయణపేట జిల్లాలో కృష్ణమ్మ ప్రవాహం

బిరబిరా సీతమ్మ

మక్తల్ మండలం వల్లభాపురం వద్ద ప్రవాహం

మక్తల్, మే 29 : కృష్ణమ్మ గలగల పారుతున్నది. మొన్నటి దాకా రాళ్లు, రప్పలతో కనిపించిన నది వరద రాకతో నేడు నిండుగా కనిపిస్తున్నది. గురువారం ఒక్కసారిగా ప్రవాహం పెరగడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నదీతీర ప్రాంత రైతులు అప్రమత్తంగా ఉండాలని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సూచించారు.

సంచుల్లో మొలకెత్తిన ధాన్యాన్ని చూపిస్తున్న రైతులు తిమ్మప్ప, రామకృష్ణ

- రైతుల బాధలపై ప్రతికలో వచ్చిన కథనం తప్పంటూ తప్పించుకునేలా అధికారుల బుకాయింపు
- కొనుగోలు కేంద్రం తనిఖీ చేసి మొలకలు ఉన్నా ఉన్నతాధికారులను తప్పదోవ పట్టించే యత్నం

ధాన్యం తడిచినా పట్టని అధికారులు

మల్దకల్, మే 29 : 'త డిన ధాన్యం' అన్న శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో బుధవారం కథనం ప్రచురిత మైంది. కాగా గురువారం డీసీవో శ్రీనివాస్, సివిల్ స ప్లయ్ డీఎస్‌వో స్వామి, మండల వ్యవ సాయాధికారి రా జశేఖర్ మల్దకల్‌లోని ధాన్యం కొను గోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ధాన్యం వెంటనే తరలించేలా చర్యలు తీ సు కోవాలని సెంటర్ ఇన్‌చార్జిని ఆదేశిం చారు. తర్వాత జిల్లా అధికారులకు ఇచ్చిన నివేదికలో 'నమస్తే తెలంగా ణ'లో తప్పుడు వార్త ప్రచురితమైందని నివేదికను పంపారు. ఈ నివేదికను చది వి స్థానిక 'నమస్తే' రిపో ర్టర్ గురువారం సాయంత్రం మళ్లా కొను గోలు కేంద్రా నికి వెళ్లాడు. అక్కడి రైతులతో మాట్లాడి వారి కష్టాలను వినడంతో పాటు మొల కెత్తిన విత్తనాల ఫొటోలు తీశారు. రైతుల అభిప్రా యాలు సేకరించారు.

కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

2 క్వింటాళ్లు తడిసి మొలకెత్తింది

15 రోజుల కిందట ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొను గోలు కేంద్రానికి 20 క్వింటాళ్ల ధాన్యం అమ్మడానికి తెచ్చాను. నాలుగు రోజుల కిందటి నుంచి ముసురు వర్షాలు కురుస్తు న్నాయి. దీంతో సెంటర్‌లో ఉన్న ధాన్యం తడిచి అందు లోని 2 క్వింటాళ్లు మొల కెత్తింది. దీంతో చేసేది లేక పక్కకు సంచుల్లో నింపి ఉంచాం. ఇది తనకు నష్టమే అన్నారు.

- ఉప్పరి తిమ్మప్ప, రైతు, మల్దకల్

నష్టం ఎవరిస్తారు

ఈనెల ఒకటో తేదీన కొను గోలు కేంద్రానికి ధాన్యం తెచ్చాను. కొను గోలు చేయక పోవడంతో పడిగాపులు కాశాం.. ఇటీవల కురి సిన ముసురు వర్షాలకు 3 క్వింటాళ్ల వరకు ధాన్యం తడిచిపో యింది. మొలకలు కూడా రావ డంతో ఆందో ళన చెందాను. ఈ నష్టం ఎవరు భరి స్తారు..

- ఉప్పరి రామకృష్ణ, రైతు, మల్దకల్

రైతన్నకు కన్నీళ్లు

కొల్లాపూర్ రూరల్, మే 29 : కాంగ్రెస్ ప్రభుత్వంలో పండించిన ధాన్యం అమ్ముకు నేందుకు రైతులు నానా పాట్లు పడుతు న్నారు. మార్కెట్‌కు వడ్లు తెచ్చినా కొను గోలు చేయక పోవడంతో వర్షా లకు తడిచి తీవ్రంగా నష్ట పోతున్నా రు. బుధవారం రాత్రి కురి సిన వర్షా నికి కొల్లాపూర్ మార్కెట్‌లో ధాన్యం తడిచిపో యింది. వర్షం నీటిలో పంట కొట్టుకుపోతుంటే కాపాడుకు నేం దుకు పడిన బాధలు వర్ణణాతీతం. వడ్లను కుప్పగా వేయడానికి తీవ్రంగా శ్రమిం చారు. వారి బాధలను గురువారం మార్కెట్‌ను విజిట్ చేయగా 'నమస్తే' బృందం వద్ద వారు గోడు వెల్ల బోసుకున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం మార్కెట్‌కు తీసుకొచ్చి పది రోజులు అవుతున్నా.. కొనుగోలు చేయడం లేదని ఆగ్రహం చెందారు. వరి తేమ శాతం లేదంటూ కొర్రీల పేరుతో అధికారులు కాల యాపన చేస్తున్నారని మండిప డ్డారు. ప్రస్తుత వర్షానికి చాలా వరకు వడ్ల కుప్పలు కొట్టుకు పోయాయని, కొన్ని చోట్ల తడిసి మొలకలు కూడా వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. కవర్లు కప్పినా తడిసిపో యిందని, అయినా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వంలో రైతులెవరూ ఇలాంటి కష్టాలను కనలేదన్నారు. రేవంత్ సర్కారు వచ్చాక రైతులు అరి గోస పడుతున్నారని మండిపడ్డారు. పంట పెట్టుబడి సాయం ఇవ్వడం లేదని, బయట వ్యక్తుల వద్ద అప్పు కూడా పుట్టడం లేదని వాపో యారు. కష్టపడి ఎలాగో మిత్తికి పైసలు తెచ్చి పంట పండిస్తే సకాలంలో కొను గోలు చేయడం లేదని ఆరో పిం చారు. బీఆర్ఎస్ హయాంలో ఏడాదికి రెండు విడుతలు రైతుబంధు సాయంతో సాగు సంబురంగా చేశామని గుర్తు చేశారు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి వెంటనే ధాన్యం కొనుగోలు చేయా లని పలు వురు డిమాండ్ చేశారు.

మొలకెత్తిన ధాన్యాన్ని చూస్తున్న మహిళా రైతు, వర్షానికి కొట్టుకపోయిన ధాన్యం కుప్పల వద్ద రైతులు